# ఆషాఢానుభూతి

వనపర్తి కృష్ణకుమారి



* ఆషాడమాసంలో భార్యాభర్తలు దూరంగా వుండాలి. కానీ వాళ్ళిద్దరూ 'చిన్న ప్లాన్' వేసి బాగా దగ్గరైపోయారు! ఆ విషయం తెల్సిన బామ్మగారు ఆశ్చర్యపోయిన వైనం వెనక అందమైన అనుభూతి!

హైద్రాబాద్ బస్సు గమ్యంవైపు దూసుకుపోతుంది. డ్రైవర్ కర్తవ్య నిర్వహణలో వుండగా, బస్సులోని వారు నిశ్చింతలోనయిన మనసుతో సీట్ల వెనుకకు జారిగిలపడి రిలాక్స్ నొందుతున్నారు.

"అబ్బ నీతో పేచి వచ్చింది విజయ్. ఇంట్లో వాళ్ళకి నచ్చచెప్పి రావడానికి నానాయాతనలు పడాల్సి వచ్చింది. అక్కడికి అమ్మ అనే అంది 'ఆషాఢమాసంలో పెళ్ళిళ్ళు ఏమిటే ..', 'ముస్లింల అమ్మాయి కదమ్మా' అని మరో అబద్ధం" విజయ్ నానుకుని కూచుని, అతని వెచ్చదనంలోని హాయికి తృప్తినొందుతూ అన్నది కీర్తి.

"ఆమాత్రం అబద్ధాలు చెప్పకపోతే జీవితంలో థ్రిల్ ఏముంటుందోయి. పెళ్ళి కూడా అయి అంత పిరికిదానివి అయితే ఎలా! అయినా నీకు కూడా నాతో రావాలని లేదా!" ఆమె మొహంలోకి చూస్తూ అన్నాడు.

అతని చూపులకు ఆమె సిగ్గుపడి చూపులు తిప్పకుంది. చూపులయితే తిప్పకుంది కాని హృదయ ప్రకంపనలు దాచుకోలేకపోయింది. పెదవులపై ముసిముసి నవ్వులు విరిశాయి.

"పెళ్ళయింది కనుక ఎక్కువ బెంగ. ఇటు అమ్మా, నాన్నలకే కాదు, అత్తమామలకు కూడా సంజాయిషీ ఇచ్చుకోవాలి".

"అంటే నీ మొగుడికి చెప్పక్కర్లేదా! వాడొట్టి వెవులాయా!" టీజింగ్‌గా అన్నాడు.

"ఇదిగో విజయ్, నన్ను అన్నా పడతాను గానీ, మావారిని ఏమన్నా అన్నావంటే వూరుకోను" ముక్కుపుటాలు వెడల్పు చేసింది.

అమ్మో! సత్యభామ! మీ ఆయన్ని ఏమననులే" అంటూ నవ్వాడు విజయ్. శృతి కలిపింది కీర్తి.

ఆషాడమాసపు చిరుజల్లులకు చలిగాలి వేసి సన్నని చలి వణికిస్తూంటే చిన్నగా వణికింది కీర్తి.

బ్యాగ్‌లోనుంచి షాల్ తీసి కప్పాడు విజయ్. బస్సులోని కొందరు వీరివైపు చూస్తూంటే సిగ్గుపడిపోయింది కీర్తి. "ఏయ్, విజయ్ వోవర్ యాక్ట్ చెయ్యకు. అందరూ చూస్తున్నారు" మోచేతితో అతనిని దూరంగా నెడుతూ అన్నది కీర్తి.

అందరూ చూపులు తిప్పకున్నా కళ్ళార్పకుండా కీర్తినే చూస్తున్నారు ప్రక్క రెంజ్‌లోని యువకులు. కీర్తికి ఇబ్బందిగా అనిపించి బయటకు చూడసాగింది. ప్రక్కన కూర్చుని విజయ్ చేతులు ఆబగా, ఆశగా కీర్తి దేహాన్ని తడుముతున్నాయి. అలవాటయిన దేహస్పర్శ అయినా అందరిలో కీర్తికి చక్కిలిగిలి కలిగించి, ఒళ్ళంతా జల్లుమంటుంది. అతని చేష్టలకు విజయ్‌ను అల్లుకుపోవాలన్న కాంక్ష కలిగి, ఆపుకోవాల్సి వచ్చి కీర్తి సన్నని ప్రకంపన లోనవుతుంది. అందుకే అతడివైపు చిరుకోపంతో చూసింది.

ఆ యువకుల చూపులు తన్నంటిపెట్టుకుని వుండటం చూసి "విజయ్, వాళ్ళు చూడు సభ్యత లేకుండా ఎలా చూస్తున్నారో"-అన్నది.



"అసలే అందాల బొమ్మవి. అందులో కోరికలు పుతున్న కోమలాంగివి. నిన్ను యువకులే కాదు, ఆ ఏవర కూచున్న అరవై ఏళ్ళ ముసలాయన కూడా దొంగ కారుస్తూ నీవైపు చూస్తున్నాడు" అన్నాడు విజయ్.

ఆటువైపు చూసిన కీర్తి గతుక్కుమన్నది. మొహం మ్లానమయింది.

"ఆవేటి! అలాగయిపోయావు" చేతులు ఆమె నడుంమీద నాట్యమాడిస్తూ అన్నాడు విజయ్.

"మా వూరివాళ్ళు కనిపించారు" తల బాగా వంచుకుంది. కోపంగా విజయ్ చేతిని తీసివేసింది.

"బురఖా వేసుకోవాల్సింది" నవ్వాడు విజయ్.

నాలుగు రోజులు, నాలుగు క్షణాల్లా గడిచి పోయాయి. చెప్పలేనంత ఆనందాన్ని అనుభవించి వస్తున్న కీర్తి, ఉల్లాసాన్ని దాచుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతూ ఇంట్లో అడుగు పెట్టింది.

ఇంట్లోవాళ్ళ గంభీర వదనాలు చూడగానే గుండెల్లో రాయిపడింది. తాను చేసిన సాహ సకృత్యం గుర్తుకువచ్చి కాళ్ళు, చేతులు వణక సాగాయి. బామ్మ కూడా వత్తులు చేసుకుంటూ జరగబోయే తతంగంలో పాల్గొనేలా కనిపించి ఎవ రయితేనేం అని అడుగు ముందుకేయబోయింది.

"అయ్యాయా! రాచకార్యాలు. నాలుగు రోజులు భర్తతో విడిగా వుండాల్సి వచ్చినంతమాత్రాన మరొ కడితో షికార్లు తిరుగుతావా! పెళ్ళని చెప్పి తిరిగి వచ్చిన నిన్ను ఏలుకోమని కుమార్‌తో ఎలా చెప్పాలి. ఆడపిల్లవై బతికిపోయావు. లేకపోతే నరికి పోగు లుపెడుదును. ఏమే దేభ్యం మొహం వేసుకుని కూచున్నావు? నాలుగు వాయించక" రాజారావు అరిచాడు జానకి వైపు తిరిగి.

"నేనపుడే అన్నాను రాజా! మనూళ్లో చదువ య్యాకే పెళ్ళి చెయ్యండని, నీవు విన్నావా! పెళ్ళాం మాటలు పట్టుకుని మూడేళ్ళు సైవూళ్ళో చది వించావు. అవుడే తిరుగుళ్ళు అలవాటు అయి వుంటాయి. అయినా సరియైన పెంపకం లేక పోతే పిల్లలు చెడుతిరుగుళ్ళు తిరగరూ" దీర్ఘంతీసి జానకి మీద కసి తీర్చుకుంది కీర్తి బామ్మ.

"ఏంటి బామ్మా! ఏంటీగోల" చికాగ్గా అన్నది కీర్తి.

"ఇంకా ఏంటీ అనడుగుతున్నావా! మనూరి రాంబాయమ్మకు నీవు హైద్రాబాద్‌లో ఎవరో కుర్రా డితో వెళుతూ కనిపించావుట" జానకి అన్నది.

"ఎవరో కుర్రాడితోనా!" నవ్వింది కీర్తి.

"సిగ్గులేకుండా నవ్వుతున్నావా! ఈ విషయం తెలిస్తే మీ అత్తగారి ముందు మా తల కొట్టేసిన ట్టుండదు. అంతగా, నీకు కుమార్ నచ్చకపోతే, ఆ అబ్బాయికిచ్చి చేసేవాళ్లం కదా! పెళ్ళయి మూడు నెలలు కాపురం చేసి, మరొకడితో నీవు హైద్రా బాద్‌లో నాలుగు రోజులున్నట్టు తెలిస్తే, తెలవక ఏంచేస్తుందీ. అసలే రాంబాయమ్మ వార్తాపత్రిక ఇంటింటికి వెళ్ళి చెపుతుంది" తలపట్టుక్కూచుంది జానకి.

సందర్భం అర్థమయిన కీర్తి తల్లి దగ్గరకెళ్ళి కూచుని "అమ్మా! మరేం బాధపడకు. రాంబా యత్త ప్రచారం చేసినంతమాత్రాన నా కాపురం కూలిపోదు" అన్నది.

"ఏవిటే నీ ధైర్యం. పెళ్ళయ్యి, మరొకరితో నాలుగు రోజులు పట్నంలో గడిపావని తెలిస్తే మీ ఆయన వూరుకుంటాడా! విడ్డూరంగానీ!!" వత్తులు చేయడం ఆపి బుగ్గన చేయి చేర్చుకుంది బామ్మ.

"అవును బామ్మా! నేను తిరిగింది పరాయివా డితో కాదు. మావారితోనే ఈ ఆషాఢమాసంలో ఆయన నన్ను వదిలి వుండలేక ఉత్తరంలో ఈ ప్లాను వివరించారు. ఫ్రెండ్ పెళ్ళని చెప్పమని ఆయనే సూచించారు. తనూ మనూరు వచ్చి నన్ను తీసుకుని హైద్రాబాద్ తీసుకుపోయారు. అక్కడ హోటల్‌లో నాలుగు రోజులుండి వచ్చాము. రాంబాయత్తకు విజయ్ నా భర్త అని తెలియదు. ఎందుకంటే నా పెళ్ళి తను చూడలేదు కదా! అక్కడికి నేను భయపడ్డాను. కాని ఆయనే థ్రిల్ కావాలని" ఇక చెప్పలేక సిగ్గుపడి లోపలికి పారిపోయింది.

"అమ్మో! ఎంత పని అయ్యింది. జానకి ఇంకా ఆషాఢమాసం ఎన్నిరోజులుందే తల్లీ" కోడల్ని అడి గింది ముసలావిడ.

"ఇంకా వారముంది. ఎందుకత్తయ్యా" వస్తున్న నవ్వునాపుకుంటూ అన్నది జానకి.

"ఎందుకేవిటే! పిల్లలు అల్లాడిపోతుంటేనూ! వెధ వాషాఢమాసమూ" ముసలావిడ దీర్ఘం తీసింది.

జానకి, రాజారావులు ముసిముసిగా నవ్వారు.

## వామ్మో, ఎంత అసూయ

గోవింద, కరిష్మాకపూర్ మంచి ఫ్రెండ్స్ (?) అన్న విషయం అందరికీ తెలుసు. ఈ మధ్య గోవింద నటిస్తున్న ఓ చిత్రంలో కరిష్మా ఛాన్సును రవీనా కొట్టేసింది. దాంతో కరిష్మాకు కోపం వచ్చేసింది. "ఓ యమ్మ గోవింద, కరిష్మాలు ప్రేమికులు కారు, మరి అలాంటప్పుడు నేను గోవిందతో నటిస్తే ఆమె కెందుకంత అసూయ. నా బోయ్ ఫ్రెండ్ అక్షయ్ విషయంలో కూడా నేనంత అసూయగా వుండను" అని పళ్ళు కొరుక్కుంది రవీనా.



## మోటి

సన్నపాటి నడుముతో మాంచి డాన్సులు చేసే రవీనా చిన్నప్పుడు బొద్దుగా వుండేదట అందరూ ఆమెను వెక్కిరించే వారట అప్పట్లో ఆమె తన పోద రుడి ఫ్రెండంటే చచ్చేంత ఇష్టపడిందట. ఒక రోజు, ఆ అబ్బాయి ఆమె రెండు జళ్ళనూ పట్టు కుని 'మోటి' అని ఏడ్పిం చాడట. అప్పుడే తెగ సన్న బడాలని నిర్ణయించుకుం దట


## కలర్. టి.వి. రూ. 300 లకే

ఆశ్చర్యంగా ఉందా? కాని ఇది నిజం. దేశంలోనే మొట్ట మొదటిసారిగా స్కీము క్రింద జపాన్ మోడల్ రేడియో సైజు రంగుల టి.వి.ని పొందండి.చక్కని ధ్వని, అందమైన చిత్రం. 8 సం॥ గ్యారంటీ, స్కీముని సద్వినియోగ పరుచు కొనండి. టి.వి.తో పాటు కెమెరా ఫ్రీ.

**BHARATI TRADERS (B/2)**
P.O. LAL BIGHA (GAYA)

## ఫ్రీ ఫ్రీ ఫ్రీ
## మహిమ గల సిద్ధ ఉంగరము ఉచితము

FREE

మీరు చింతించుచున్నారా. ఈరోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుట వల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారమునందు లాభం కోర్టు వ్యవహారములందు జయము, పరీక్షల యందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగం, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము, మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయము చేసుకోండి.

**TAPASWI ASHRAMAM (A/2)**
P.O. MAIRA BARITH (GAYA)